
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 278 | సోమవారం 28 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# ఏపీ ఫ్రెండ్లీ ప్రభుత్వం..
# పెట్టుబడులతో రండి

- సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సింగపూర్ సిద్ధం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలి
- లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉంది
- ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోంది
- సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి,జూలై 28):**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టుల ను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం సోమవారం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు - మిగతా2లో



# ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

## అధికారులకు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశం



**(అంకుశం, విశాఖపట్నం, జూలై 28):**

ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేదించారు. విశాఖపట్నంలో సోమవారం ఆయన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే స్మార్ట్ మీటర్లు. వ్యవసా యానికి స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని మరోసారి స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి. స్మార్ట్ మీటర్లపై సోషల్ మీడియాలో కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. స్మార్ట్ మీటర్ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం. గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ముందు ప్రజల సందేహాలు నివృతి చేయాలన్న మంత్రి గొట్టిపాటి. ప్రజలకు ఆమోదం లేనిదే ఏ విషయం మీద కూడా ముందుకు వెళ్లేది లేదని స్పష్టం చేసి మంత్రి. విద్యుత్ సరఫరాలో అవరోధాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి. డిమాండ్ కు తగినట్లు విద్యుత్ సరఫరా ఉందని మంత్రి గొట్టిపాటికి వివరించిన విద్యుత్ అధికారులు. వ్యవసాయానికి ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో 9 గంటల నిరంతరాయ - మిగతా2లో

# 5న విద్యుత్ ఉద్యమం ప్రతిష్టాత్మకం

- వామపక్ష, ప్రజా సంఘాలు పెద్దఎత్తున కదలాలి
- ఇంటింటా పార్టీ శ్రేణుల కరపత్రాల పంపిణీ
- సీపీఐ రాష్ట్ర మహాసభలు దిగ్విజయం
- అన్ని జిల్లాల నుంచి కదంతొక్కాలి
- ప్రత్యేక ఆకర్షణగా కళాకారులు, రెడ్‌షర్టు వలంటీర్లు
- జూమ్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు



**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 28:**

విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ, అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాల్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5వ తేదీన అన్ని విద్యుత్ కార్యాలయాల ఎదుట తలపెట్టిన విద్యుత్ ఉద్యమం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, విజయవంతానికి పార్టీ శ్రేణులంతా పెద్దఎత్తున భాగస్వాములు కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు యావత్తూ విద్యుత్ కార్యాలయాల వద్దకు అన్ని వామపక్ష, ప్రజా సంఘాలను కలుపుకుని నిరసనలు తెలపాలన్నారు. ప్రభుత్వం దిగివచ్చేలా ఈ ఉద్యమం నిలవాలని సూచించారు. వచ్చేనెల ఒంగోలులో జరగనున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల విజయంతానికి పార్టీ శ్రేణులు సన్నద్దులు కావాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ కార్యదర్శుల సంయుక్త - మిగతా2లో

# ఎపిలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి!

## ఎవర్ వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్ తో మంత్రి లోకేష్ భేటీ

## ఐటిఐలో రెన్యువబుల్ ఎనర్జీ నైపుణ్యశిక్షణకు అంగీకారం

**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 28**

ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సైమన్ టాన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. 2029నాటికి ఆంధ్రప్రదేశ్ లో 160 గిగావాట్ల పునరుత్పాదకం ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ %-% 2024ను ప్రకటించాం. రెన్యూ, సుజలాన్ వంటి బడా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఆంధ్రప్రదేశ్ లో పెద్దఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి. ఎపిలో అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్ వోల్ట్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయండి. ఎపిలోని ఐటిఐలలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ కు సహకారం - మిగతా2లో



# వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే శ్రీవారిని దర్శించుకోవాలి

## భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన

**అంకుశం న్యూస్ తిరుమల జూలై 28**



సామాన్య భక్తుల సౌలభ్యం కోసం వీఐపీలు ఏడాదికి ఒకసారి మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. సోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయనకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఆలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో బయట ఎంత మంచి ఏర్పాట్లు చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే పరిమిత సంఖ్యలో కుటుంబ సభ్యులను తీసుకువస్తే దేవస్థానం నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులందరూ భాధ్యతతో హుందాగా ఈ సూచనను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 5న విద్యుత్ ఉద్యమం ప్రతిష్టాత్మకం

-మొదటిపేజీ తరువాయి

సమావేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి అధ్యక్షతన జూమ్ సమావేశం సోమవారం నిర్వహించారు.విజయవాడ చంద్రం బిల్డింగ్స్ నుంచి రామకృష్ణతోపాటు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, జి.ఈశ్వరయ్య, పార్టీ కార్యవర్గ సభ్యులు పి.మనోహర్ నాయుడు, ఎన్.లెనిన్‌బాబు, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిహెచ్.చెంచయ్య తదితరులు పాల్గొనగా...రాష్ట్రంలోని జిల్లాల నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు హాజరయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ, విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ, అదానీతో విద్యుత్ ఒప్పందాల్ని రద్దు చేయాలని విజయవాడ దాసరి భవన్ కేంద్రంగా వామపక్ష, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ నిర్వహించి, ఉద్యమ కార్యాచరణ రూపొందించిందని గుర్తుచేశారు. ఆ మేరకు ఆయా జిల్లాల వారీగా వామపక్ష పార్టీల నేతలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలకు బాధ్యతలు కేటాయించినట్లు వివరించారు. ఇంటింటా కరపత్రాల్ని పంపిణీ చేస్తూ..ఈ ఉద్యమంలో ప్రజల్ని భాగస్వాముల్ని చేయాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపు తీవ్రమైన సమస్య అని, పేద, మధ్య తరగతి, వ్యాపార వేత్తలు వ్యతిరేకిస్తున్నారని, వామపక్షాల నేతృత్వంలో జరిగే ఉద్యమాన్ని ప్రతిష్టాత్మకంగా జరిగేలా పార్టీ శ్రేణులు సన్నద్దులు కావాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ చేపట్టే ఉద్యమం ఒక్క వామపక్షాలకే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. అధికార కూటమిలోని పార్టీలు(టీడీపీ, జనసేన, బీజేపీ) దీనిపై స్పందించడంలేదని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలతోనే ట్రూ అప్ చార్జీలు పెంచాల్సి వస్తోందని ప్రభుత్వం దాటవేత వేస్తోందన్నారు. ఈ సమస్యపై బలమైన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ నోరు మెదపడంలేదనీ, ఎందుకంటే నాడు అదానీతో ఒప్పందాలు చేసుకోవడమేనని గుర్తుచేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వామపక్ష, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆగస్టు 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల ఎదుట తలపెట్టిన నిరసనలకు 26 జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ తరలిరావాలని కోరారు. జిల్లాల వారీగా వామపక్ష, ప్రజా సంఘాలు సమన్వయంగా వ్యవహరించాల న్నారు. అటు చంద్రబాబు ప్రభుత్వం హద్దూ, అదుపు లేకుండా ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరిస్తోందని, వైద్య కళాశాలను, పోలవరం%-బనకచర్లను ప్రైవేటీకరిస్తోందని మండిపడ్డారు. తాజాగా విజయవాడ గవర్నరుపేటలోని ఆర్టీసీ డిపోను లూలూకు కట్టబెట్టే ప్రయత్నాల్ని తూర్పారబట్టారు. సింగపూర్, మలేషియాలోని లూలూ షాపింగ్ మాళ్లు మూతపడ్డాయని, అక్కడి ప్రజలు ఆన్‌లైన్లో వస్తువుల క్రయ, విక్రయాలపై ఆసక్తి చూపడంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అలాంటి లూలూ కంపెనీకి 99 ఏళ్లపాటు ఆర్టీసీ స్థలాలను లీజుకు చంద్రబాబు ప్రభుత్వం ధారాదత్తం చేయడాన్ని తూర్పారబట్టారు. ఒంగోలులో జరిగే సీపీఐ 28వ రాష్ట్ర సమితి మహాసభల విజయవంతానికి పార్టీ, ప్రజా సంఘాలు విస్తృతంగా కృషి చేయాలన్నారు. దీనికి 680 మంది ప్రతినిధులు తరలిరానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు మంచిగా చేస్తున్న నిర్వాహకులను రామకృష్ణ అభినందించారు. మహాసభలో కళారూపాలు, ప్రజా కళాకారులు, రెడ్‌షర్ట్ వలంటీర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని తెలిపారు. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ప్రచార జాతాలు, ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. అవకాశం ఉన్న చోట్ల మహాసభల సందర్భంగా సదస్సులు నిర్వహించనున్నారని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్వర్యంలో 1200 మంది కళాకారులు, మరో 3వేల మంది రెడ్‌షర్ట్ వలంటీర్లు తరలివచ్చేలా ప్రణాళిక రూపొందించారన్నారు. అన్ని జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు మహాసభలకు కదంతొక్కాలని సూచించారు. మహాసభల సందర్భంగా ఒంగోలులో 23న ప్రదర్శన, బహిరంగ సభలు ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని, అందుకు తగిన రీతిలో పార్టీ శ్రేణులు సమయాత్తం కావాలని కోరారు.




# 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత

**తిరుపతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు."కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు



వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు."బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు. ప్రతిష్టాత్మక "పీ4" పథకంపై ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు నేడు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో "పీ4" పథకం లోగోను ఆవిష్కరించారు.?

"ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు

# చెత్త తీసుకెళ్లి.,..బహుమతులు తీసుకోండి

**గుంటూరు :** చెత్తే కదా అని వేస్టు కింద లెక్కగట్టకండి. చెత్త కాదు అది సంపద అంటోంది ఏపీ ప్రభుత్వం. అందుకే చెత్త సేకరణ చేస్తోంది. చెత్తతో సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతోంది. ఇదే క్రమంలోనే గుంటూరు జిల్లా పొన్నూరు ను చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు అధికారులు నడుం బిగించారు. పొన్నూరు మున్సిపాలిటీ ఐటీసీ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఇక ఒప్పందంలో భాగంగా పొన్నూరు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెత్త సేకరణపై ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పిస్తారు. అలాగే ఓ సంచి అందిస్తారు. స్కూలుకు వచ్చేటప్పుడు ఈ సంచీలో ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకురావాల్సి ఉంటుంది. ఆ చెత్తను తూచి వారికి బహుమతులు అందిస్తారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే పట్టుదలతో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలాగే చెత్త వేస్తే నిత్యావసరాలు ఉచితంగా పంపిణీ చేసే స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని గుంటూరు గ్రామీణ మండలంలో ఇటీవల పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించారు. వీటితో పాటుగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతున్నారు. తాజాగా గుంటూరు జిల్లా పొన్నూరును చెత్తరహిత పట్టణంగా మార్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. పొన్నూరులో తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తూ ఉంటారు. అయితే ఇక్కడి నుంచి వ్యర్థాల తొలగింపు లేకపోవటంతో డంపింగ్ యార్డులో చెత్త గుట్టలు గుట్టలుగా పెరిగిపోయింది. ఈ స్థాయిలో చెత్తను బయటకు తరలించాలంటే పొన్నూరు మున్సిపాలిటీకి ఆర్థికంగా ఇబ్బందిగా మారింది.ఈ నేపథ్యంలోనే పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చెత్తను తరలించేందుకు ఐటీసీ సంస్థతో పొన్నూరు మున్సిపాలిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ




సూచనలతో పొన్నూరు మున్సిపాలిటీ, ఐటీసీ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో చెత్త సేకరణకు కొత్త విధానాన్ని పొన్నూరు మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. ఇక్కడి నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా మరికొన్ని చోట్ల ఇదే తరహా విధానాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నాయి.ఈ విధానంలో భాగంగా పొన్నూరులోని స్కూళ్ల విద్యార్థుల నుంచి చెత్త సేకరించి వారికి ప్రోత్సాహకాలు అందించనున్నారు. పొన్నూరు పరిధిలోని జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ప్రాథమిక పాఠశాలల్లో సుమారుగా 1500 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు అంచనా. ఐటీసీ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు చెత్త సేకరణ, వాటి నుంచి సంపద ఎలా సృష్టించవచ్చో అవగాహన కల్పిస్తారు. అలాగే ప్రతి విద్యా?ర్థికి ఓ సంచీని అందజేయనున్నారు. రోజూ ఉదయం పాఠశాలకు వచ్చే సమయంలో విద్యార్థులు ఆ సంచీలో తమ ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకుని రావాల్సి ఉంటంది. అలా తీసుకువచ్చిన పొడిచెత్తను తూకం వేసి.. ఆ బరువు ప్రకారం విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తారని పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.లాగే మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికి వెళ్లి మున్సిపాలిటీ అధికారులు, ఐటీసీ ప్రతినిధులు చెత్త సేకరణ, ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. అలాగే సేకరించిన తడిచెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చే ప్రయత్నం చేస్తామని పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.

## ఏపీ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్ అందిస్తున్న ట్లు తెలిపిన అధికారులు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరిం చాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం. ఆర్.డీ.ఎస్.ఎస్ పనులను వేగవంతం చేయాలని సీఎండీ పృథ్వితేజను ఆదేశించిన మంత్రి. ఆర్.డీ.ఎస్.ఎస్ పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు స్థానిక కాంట్రాక్టర్ల సాయం తీసుకోవాలని మంత్రి సూచన. ఆర్.డీ.ఎస్.ఎస్ పనులు తొలిదశ పూర్తి అయితే కానీ రెండో దశకు నిధులు కోరలేమని అధికారులకు స్పష్టం చేసి మంత్రి గొట్టిపాటి. పీఎం సూర్యఘర్ పై కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలి. ప్రతీ నియోజకవర్గంలో 10 వేల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఎపిలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి!

-మొదటిపేజీ తరువాయి

అందించాలని మంత్రి లోకేష్ కోరారు. దీనిపై ఎవర్ వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్ స్పందిస్తూ... ఎపి ఎంపికచేసిన ఒక ఐటిఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. బెంగుళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఎవర్ వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ... సోలార్ సెల్స్, మాడ్యూల్స్, రూఫ్ టాప్ సొల్యూషన్స్, ఎనర్జీ స్టోరేజి ఉత్పత్తుల్లో ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. ఈ ఏడాది మార్చినాటికి 1 గిగావాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన తమ సంస్థ... 2026నాటికి 3 గిగావాట్ల చేరుకునే లక్ష్యంతో పనిచేస్తోందని చెప్పారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి ఎపిలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ టాన్ చెప్పారు.

## ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీసీ 2 జడ్పీటీసీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు ఇవాళ (జులై 28)నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇక, జూలై 30 నుండి ఆగష్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఏపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన.. 10 మందికే అనుమతి!

**విజయవాడ:** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం మరోసారి కక్ష సాధింపు చర్యలకు దిగింది. వైఎస్ జగన్ ఏ పర్యటన చేపట్టినా జనం ప్రభంజనంలా తరలి రావడాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు.. అధికారాన్ని అడ్డం పెట్టుకొని జనాన్ని నియంత్రించాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 31వ తేదీన గురువారం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనపై ఆంక్షలు విధించింది. కేవలం పది మందికి మాత్రమే అనుమతి అంటూ పోలీసులతో నోటీసులు ఇప్పించింది చంద్రబాబు సర్కారు. వైఎస్ జగన్ హెలీప్యాడ్ వద్ద కేవలం పది మంది మాత్రమే ఉండాలని నోటీసుల్లో పేర్కొంది. వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో భాగంగా జైల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ నేత కాకాణితో వైఎస్ జగన్ ములాఖత్ కానున్నారు. ఇక్కడకు కూడా జనం రాకూడదని ఆంక్షలు విధించింది. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసానికి వైఎస్ జగన్ వెళ్లే క్రమంలో కూడా జనానికి అనుమతి లేదని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. కేవలం కాన్వాయ్‌లకు మాత్రమే అనుమతి ఉందని, జనం పది మంది మించి రావడానికి వీల్లేదని నోటీసుల్లో స్పష్టం చేశారు. జగన్ వస్తున్నారంటే జనం తండోపతండాలుగా వచ్చే అవకాశం ఉండటంతో కూటమి సర్కారు భయభ్రాంతులకు గురౌవుతుంది., అందుకే ఆంక్షలతో వైఎస్ జగన్ జనాభిమానాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండిపడుతోంది.

**అప్పుడు హెలీప్యాడ్‌కు అనుమతి లేదంటూ..**

జులై 3న వైఎస్ జగన్ చేపట్టాల్సిన నెల్లూరు పర్యటనకు సైతం అ?డ్డంకులు సృష్టించింది కూటమి సర్కారు. హెలీప్యాడ్‌కు అనుమతి ఇవ్వకుండా కుట్రలకు తెరలేపింది. గత నెల 27న వైఎస్ జగన్ పర్యటన కోసం వైఎస్సార్‌సీపీ నేతలు దరఖాస్తు చేశారు. ఆ సమయంలో హెలిప్యాడ్‌కి అనుమతి ఇవ్వకుండా అడ్డంకులు కల్గించారు. ఇప్పుడు పది మంది మాత్రమే రావాలంటూ ఆంక్షల పర్వాన్ని తెరపైకి తెస్తూ మరోమారు నోటీసులు ఇవ్వడం వైఎస్ జగన్ పర్యటనను ఏదో రకంగా అడ్డుకోవాలని చూడటమేనని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## మారనున్న ఓర్వకల్లు

**కర్నూలు :** కర్నూలు జిల్లాలోని ఓర్వకర్లు సమీపంలో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ టెస్ట్ రేంజ్‌లో లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిస్సైల్ క్క ఫ్లైట్ ట్రయల్స్‌ను డీఆర్‌డీఏ విజయవంతంగా నిర్వహించింది. భారత రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఈ విజయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా లో ప్రకటించారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు మండలం, పాలకొలను సమీపంలో నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ ఉంది. ఔాంఖీ అనేది అత్యాధునిక రక్షణ సాంకేతికతలను పరీక్షించడానికి డీఆర్ డీఓ ఉపయోగించే కీలక సౌకర్యం, ఇది గతంలో హై-ఎనర్జీ లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ పరీక్షలకు కూడా ఉపయోగించబడింది. జఒఖఉఓ-ఎ3 ఫ్లైట్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి, ఇది భారత్ కు చెందిన డ్రోన్-లాంచ్‌డ్ ప్రెసిషన్ స్ట్రైక్ సామర్థ్యాలలో ఎంతో కీలకమైనది. సిరీస్‌లో మూడు తెలిసిన వేరియంట్‌లు ఉన్నాయి. డీఆర్ డీఓ టెర్మినల్ బాలిస్టిక్స్ రిసెర్చ్ లాబొరేటరీ ద్వారా అభివృద్ధి చేసిన ప్రొడక్షన్ వేరియంట్ బహుళ వార్‌హెడ్ కాన్ఫిగరేషన్‌లతో ఉంటుంది. ఎక్స్‌టెండెడ్ రేంజ్ వేరియంట్, ఇమేజింగ్ ఇన్‌ఫ్రారెడ్ సీకర్ , డ్యూయల్-థ్రస్ట్ ప్రొపల్షన్ సిస్టమ్‌లతో మెరుగైన ఫీచర్లను కలిగి ఉంది. ఈ వేరియంట్ ను 2025లో ప్రదర్శించారు. ఈ మిస్సైల్ సిస్టమ్ తేలికైనది, ఖచ్చితమైనది, వివిధ ఏరియల్ ప్లాట్‌ఫామ్‌లతో అనుకూలంగా ఉంటుంది, ఇది ఆధునిక యుద్ధాలలో వ్యూహాత్మక సౌలభ్యాన్ని అందిస్తుంది. అదానీ గ్రూప్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రాజెక్ట్‌లో కీలక తయారీ భాగస్వాములు. ఈ పరీక్షలు భారత పరిశ్రమ, ముఖ్యంగా ఓూఓఇఐ స్టార్టప్‌ల సామర్థ్యాన్ని సూచిస్తాయని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. , ఇవి కీలక రక్షణ సాంకేతికతలను గ్రహించి,

# పిటీషన్లకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపండి

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**– జిల్లా పోలీసు కార్యాలయం కార్యక్రమానికి 87 పిటీషన్లు**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 28 :** అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజాస్వాదనకు వచ్చే ఫిర్యాదులను సీరియస్ గా తీసుకొని నిర్ణీత సమయంలోపు పరిష్కారం చూసి పోలీస్ శాఖ ప్రజల మన్ననలు పొందాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS)" కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ తమకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని... సమస్యలను సానుకూలంగా విని, చట్ట పరిధిలో విచారణ జరిపి, పూర్తిస్థాయి పరిష్కారం జరిగేలా చూడాలని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకుజిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారుఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో జిల్లా ఎస్పీ పి జగదీష్ నేరుగాముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని సూచించిన జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారులి ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రన్న పాలన పై జనంలో ఆనందం

– నందిగామలో "సుపరిపాలనలో తొలి అడుగు"

– : కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..






**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 28:** సీఎం చంద్రబాబు నాయకత్వం పట్ల జనంలో అభిమానం కనపడుతుందని ఏడాదిలో పథకాలు అమలు చేసిన తీరు పట్ల జనంలో విశ్వాసం పెరిగిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారుఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని రెండవ వార్డులో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, మరియు నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్యతోపాటు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.లిఇందులో భాగంగా నందిగామ పట్టణంలోని 3 కోట్ల 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

– అనంతరం నందిగామ పట్టణంలోని రెండవ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు.

– తదనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ లో నేతలు మరియు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

– పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టండి

– ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అంకుశం న్యూస్ అనంతపురము, జూలై 28 :** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం అనంతపురము కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి మలోలతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో వచ్చే నెల ఆగస్టు 15 న నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సమావేశము నిర్వహించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి నారాయన్ శర్మజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్ట్15 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ నందు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, కార్యక్రమం నిర్వహణ పూర్తి ఏర్పాట్ల పర్యవేక్షణ, ప్రోటోకాల్ ను అనంతపురము ఆర్డీఓ చూడాలని, తహసీల్దార్ అనంతపురం వారు సీటింగ్ ఏర్పాట్లను తదితర ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎంఅండ్హెచ్ఓ, మున్సిపల్ కమిషనర్ పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలన్నారు.

– ఈ సమావేశం నందు ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డీఏ పిడి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి ఎమ్మెల్యే కి వ్యసనాల అభివృద్ధి, సంపద సృష్టి శాఖామంత్రి పదవిఇవ్వాలి అంటూ ఎద్దేవా చేసిన మాజీ ఎమ్మెల్యే

– పేకాట శిబిరాలు పై దాడి చేసిన పోలీసుల ధైర్యాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

– బీజేపీ అనైతిక సిద్ధాంతాలను అనపర్తి లో విస్తరిస్తున్న స్థానిక శాసనసభ్యులు

– పేకాట శిబిరం" గోకులమా లేక "గోపాలకృష్ణుని స్థావరమా

– గోకులం షెడ్లు పై విచారణ జరపాలి

– అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవాలి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 28:** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి వ్యసనాల అభివృద్ధి మరియు సంపద సృష్టి శాఖ మంత్రి పదవి రామకృష్ణారెడ్డికి ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బీజేపీ కోటాలో అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి వ్యసనాల అభివృద్ధి, సంపద సృష్టి శాఖ మంత్రిగా నియమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే బీజేపీ తరఫున రామకృష్ణారెడ్డి గెలిచాక అనపర్తి నియోజకవర్గంలో ప్రజలు వ్యసనాలు అయిన పేకాట, గంజాయి, బెల్ట్ షాపులు, అక్రమ మట్టి తోలకాలు అభివృద్ధి పరచి తన వ్యక్తిగత సంపదను అభివృద్ధి చేసుకుంటున్న వ్యక్తి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఇటువంటి వ్యక్తిని ప్రభుత్వంలో వ్యసనాలు అభివృద్ధి మరియు సంపద సృష్టి శాఖ మంత్రిగా నియమిస్తే ఇదే బిజెపి విధానమంటూ రాష్ట్రంలో బెల్ట్ షాపులు పేకాట శిబిరాలు అక్రమ క్వారీలు వంటి విధానాలను అభివృద్ధిపరిచి సంపద సృష్టిస్తే ఆ సంపద ద్వారా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుంది కాబట్టి దయచేసి ఈ నిర్ణయం పై ఆలోచించవలసిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, బీజేపీ పెద్దలను మీడియా ద్వారా కోరుతున్నాను.

శనివారం రాత్రి స్థానిక బీజేపీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వగ్రామం రామవరంలో ఆయన నివాసానికి అతి దగ్గరలో అనపర్తి నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేయడం భారీ స్థాయిలో అక్కడ వాహనాలు, నగదు, వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వచ్చిన నాటి నుండి కూడా నేను అనేక సార్లు రామవరం తో పాటు నియోజకవర్గంలో పలు గ్రామాలలో బీజేపీ శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అతని కుమారుడు అనుచరులు పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్నారు అని అనేకసార్లు చెప్పాను కానీ దానికి గతంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎక్కడా పేకాట క్లబ్బులు లేవు అని నా ఆరోపణలు నిరాధారమని ఆయన విమర్శించడం జరిగింది. మరి ఇప్పుడు జరిగింది ఏంటి.. రామవరం లో పేకాట శిబిరం పై పోలీసులు దాడిబీ కేసు నమోదు ఇది రామకృష్ణారెడ్డి విమర్శకు దేవుడు ఇచ్చిన సమాధానం నేను భావిస్తున్నాను.

ఆవు చేలో మేస్తే దూడ గట్టుమీద మేస్తుందా.. ఇది కూటమి పార్టీ నాయకుల తీరు

పేకాట ద్వారా ఎన్నో కుటుంబాలని నాశనం చేసి వారి రక్త మాంసాలు పిండి దానిపై మామూలు తీసుకోవడానికి మనసు ఎలా ఒప్పుతుంది రామకృష్ణారెడ్డి...? అంటే నీ సంపద అభివృద్ధి కోసం వ్యసనాలను ప్రోత్సహించి యువతను చెడు మార్గం పట్టించి నియోజకవర్గంలో గంజాయి బెల్ట్ షాపులు అలాగే పేకాటలు అభివృద్ధి చేసి ఇదే నిన్ను నమ్మి టికెట్ ఇచ్చిన బీజేపీ విధానం అన్నట్లుగా అనపర్తి శాసనసభ్యులు పనిచేస్తున్నారు. తన కుమారుడు కూడా కేవలం ఇది బీజేపీ విధానమే కాదు" ఆవు చేలో మేస్తే దూడ గట్టు మీద వేస్తుందా"రామకృష్ణారెడ్డి కుమారుడిగా నేను సారధ్య వహిస్తున్న తెలుగుదేశం పార్టీ విధానం కూడా ఇదే.. అన్నట్లు, ఇక జనసేన నాయకులైతే బీజేపీ తెలుగుదేశం విధానము మాత్రమే కాదు. ఈ విధానమే మా జనసేనది అన్నట్లుగా ఇటీవల వీరు ఒక ప్రెస్ మీట్ ద్వారా కూటమి నాయకులం మేము అందరూ ఒక్కటే అని వెల్లడించి మరి రామకృష్ణారెడ్డికి అనైతిక వసూళ్లకు అక్రమాలకు అవినీతికి వత్తాసు పలకడం చూస్తా ఉంటే మొత్తం కూటమి ప్రభుత్వం విధానం ఇదేనా.. ఈ అనైతిక పాలనలో మేమందరం ఒక్కటే అని వారందరూ ఒప్పుకున్నట్లుగా... లేకుంటే మరి ఇటువంటి వ్యసనాల నిర్వహణను కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా మీరు ఎందుకు ఖండించరు. ఈ పాపాలలో మీకు కూటమిలో పార్టీ నాయకులకు కూడా భాగం ఉంది అనుకోవాలా దీనిపైన రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలి. రాజకీయాలలో ఒకప్పుడు సిద్ధాంతాలకు విలువలకు ప్రాముఖ్యత ఇచ్చిన పార్టీగా బీజేపీని చెప్పుకునేవారని, అటువంటి బీజేపీ మరి గత ఎన్నికలలో "కోతికి కొబ్బరికాయ దొరికినట్లు" పార్టీ మారిన రామకృష్ణారెడ్డికి టికెట్ ఇవ్వడం ఆయన ఎమ్మెల్యే కావడంతో అధికార దుర్వినియోగం చేసి ఒక పవిత్రమైన ప్రభుత్వ కార్యక్రమం గోకులం కార్యక్రమం ను తప్పుదోవ పట్టించి ఈ గోకులం షెడ్ల నందు పేకాట శిబిరాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం..ఇటీవల బీజేపీ ఎమ్మెల్యేగా అనపర్తి ఎమ్మెల్యే పనితీరు బాగుంది అని కొత్తగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులైన మాధవ్ గారు రామకృష్ణారెడ్డి ని అభినందించారు అని చెప్పి సోషల్ మీడియా వేదికగా కూటమి నాయకులు ఒక గ్లోబెల్ ప్రచారాన్ని చేశారు.

మరి ఇది నిజమైతే ఈ బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని నేను అడుగుతా ఉన్నా.. అనపర్తిలో మీ ఎమ్మెల్యే చేసే అవినీతి అరాచకం ప్రజలు వ్యసనాలను ప్రోత్సహించే పేకాట క్లబ్బులు నిర్వహణ గంజాయి వ్యాపారం ఇవన్నీటిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఏం సమాధానం చెబుతారు.. లేక అనపర్తి ఎమ్మెల్యే విధానమే మా బీజేపీ విధానం అని ఒప్పుకుంటారా... దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు అని రాష్ట్ర బీజేపీ నాయకత్వాన్ని ఈ మీడియా ముఖంగా నేను ప్రశ్నిస్తున్నా అంతేకాకుండా గోకులం షెడ్ల నిర్మాణాలపై ఉన్నత అధికారులువిచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## అనధికారకంగా అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు.

– ధర్మవరం సంఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్..

– దాడికి పాల్పడిన వడ్డీ వ్యాపారస్తులపై కేసులు నమోదు.



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 29:** సామాన్య ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని అనధికారకంగా వడ్డీ వ్యాపారాలను నడుపుతూ అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో ఆదివారం వడ్డీ వ్యాపారస్తులు, భారతి, రమణ అనే వ్యక్తి ఇంట్లో కి చొరబడి వారి కుటుంబంపై దాడి చేసిన సంఘటనను సీరియస్గా తీసుకోవడం జరిగిందన్నారు.దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అంతేగాక వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. ధర్మవరం పట్టణంలో అనధికారకంగా వడ్డీ వ్యాపారాలు నడుపుతూ వడ్డీ వ్యాపారం ముసుగులో ప్రజలను దోపిడీ చేస్తున్నారని అటువంటి వారిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తుల నుండి ఎవరైనా ఇబ్బందులు పడుతున్న బాధితులు ఉంటే ముందుకు రావాలని ఎస్పీ తెలియజేశారు.

# విజయవాడ లో సమర్థవంతంగా తాగునీటి సరఫరా నిర్వహణ

## – ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించటమే అందుకు నిదర్శనం
## – విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధి విజయవాడ : జూలై 28:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో విజయవాడ నగరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం, ముఖ్యంగా స్వచ్ఛ్ భారత్ మిషన్ ద్వారా విజయవాడలో తాగునీటి నీటి సరఫరా నిర్వహణలో తీసుకుంటున్న ప్రయోగాత్మక చర్యలను గుర్తించి ప్రశంసించటం మనందరికీ గర్వకారణం అని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన పౌరుడిగా, అలాగే విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా విజయవాడ నగరానికి ఇచ్చిన గుర్తింపునకు ప్రధాని నరేంద్ర మోదీకి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాల నిబద్ధతకు ఇది అద్దం పడుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు విజయవాడ నగరంలో మంచినీటి సరఫరా నిర్వహణ సాక్షాత్తు దేశ ప్రధాని మోదీ మనస్సు గెలుచుకోవడం గర్వకరణంగా ఉందని,16 లక్షల మంది జనాభా కలిగిన నగరానికి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు సురక్షితమైన మంచినీటిని అందిస్తున్నారని, నీరు వృథా కాకుండా సమర్థవంతమైన 'స్కాడా' వంటి అత్యాధునిక సాంకేతిక విధానాన్ని కూడా కార్పొరేషన్ అనుసరిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. వాటర్ ఆడిటింగ్ జరుపుతూ ముఖ్య నిర్ణయాలను తీసుకుంటున్నారని, నాణ్యమైన నీటి కోసం అధునాతన ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తూ స్వచ్ఛమైన నీటిని నగరవాసులతో పాటు 30 శాతం నివాసం ఉంటున్న కొండ ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. విజయవాడ నగరవాసుల అవసరాల మేరకు సమర్థవంతంగా తాగునీటి సరఫరా చేస్తున్న వి.ఎం.సి కమిషనర్ ధ్యానచంద్ర తోపాటు నీటి సరఫరా విభాగం అధికారులు సిబ్బందికి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు.



# అర్జీదారుల సమస్యలకు పరిష్కారం చూపాలి

## – అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.
## – అధికారులు తప్పక వసతి గృహాలను సందర్శించాలి.
## – జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ,జులై,28 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలతమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పిడి నరసయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఓవర్ హెడ్ ట్యాంకులను తనిఖీ చేసి..శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతరం సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో శుభ్రత లేకపోయినా, కలుషిత తాగునీరు సరఫరా అయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు తప్పక వసతి గృహాలు సందర్శించి వసతి గృహాలలో నీటి వసతి, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్, వాష్ రూమ్స్, పైప్ లైన్స్ , కిచెన్ తనిఖీ చేసి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు.



## సంక్షేమ హాస్టల్లో కనీస సౌకర్యాలు, వసతులు కరువు

– సర్కారు హాస్టల్లపై కపట ప్రేమని చూపుతున్న కూటమి ప్రభుత్వం

– వైయస్సార్సీపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆవేదన



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 28:** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ సందర్శించారు.హాస్టల్ స్థితిగతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు .త్రాగు నీటి సమస్య ఉందని, ట్రంకు పెట్టెలు,దుప్పట్లు,ప్లేట్స్, గ్లాసులు ఇవ్వలేదని స్కూల్లల్లో పుస్తకాలు కూడా సరిగా ఇవ్వలేదని తమ సమస్యల్ని తెలిపారు.మరుగుదొడ్ల సౌకర్యం సరిగా లేదని కోతుల బెడద ఎక్కువైందని విద్యార్థులు తెలిపారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో పిల్లల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధిస్తుందన్నారు. హైకోర్టు హాస్టళ్ళ గురించి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించినా తీరు మార్చుకోలేదని విమర్శించారు. వెంటనే తమ వైఖరి మార్చుకోవాలని విద్యార్థుల పక్షాన కలెక్టర్ కి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కార దిశగా ఉద్యమం చేస్తామని తెలిపారు.బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు దేవేంద్ర విద్యార్థి నాయకులకి మద్దతుగా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని,క్రమశిక్షణతో మెలగాలని పిల్లల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య చేపడుతుందని దుయ్య బట్టారు. ప్రభుత్వం కపట ప్రేమను బహుజన పిల్లల మీద చూపిస్తున్నదని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గుగిళ్ల హరినాథ్ రెడ్డి,మహేష్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బీసీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చిన్ని కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన పట్ల జనంలో వ్యతిరేకత

### – మేయర్ మహమ్మద్ వసీం





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 28:** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేసిందని రీ కాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో భాగంగాతాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు చంద్రబాబు మాటలు విని మోసపోయామని ప్రజలు చెపుతుండటమే నిదర్శనమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 38,39వ డివిజన్ ల పరిధిలో నిర్వహిస్తున్న రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం,గత వైసీపీ ప్రభుత్వంలో అమలు అయిన సంక్షేమ పథకాలను రద్దు చేయడం వల్ల ఆయా కుటుంబాలు ఎంత నష్టపోయింది క్యూ ఆర్ కోడ్ ద్వారా వివరించారు.అనంతరం మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని హామీ ఇస్తే ఓట్లు వెస్సామని రెట్టింపు ఇవ్వకపోగా ఉన్న పథకాలే రద్దు చేశారని ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ పాలనలో సంక్షేమ క్యాలెండర్ ఇచ్చి వాటి మేరకు ప్రతి నెలా ఏదో ఒక పథకం అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు.నేడు పింఛన్లు,అరకొరగా తల్లికి వందనం ఇచ్చినా సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తూ అసత్య ప్రచారాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో 38వ డివిజన్ పరిధిలో రూ.2.5 కోట్లు,39వ డివిజన్ పరిధిలో రూ.3కోట్లతో ప్రధాన రహదారితోపాటు అంతర్గత రోడ్లు,డ్రైనేజీల అభిరుద్ది చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,మైనార్టీ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ ఖాజా,వైసీపీ నాయకులు ఏ1రఫీ, నాగరాజు ,రియాజ్, పద్మావతి, నందిని, హిదయతుల్లా, సురేష్ ,పెద్దన్న, కాకర్ల శీనా, నాగార్జున, హరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువకు ఆనుకుని ఉన్న చెత్త మొక్కలపై స్ప్రేయర్స్ చేయిస్తున్న తూర్పు డెల్టా వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి


**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 28:** కడియం -సామర్లకోట మెయిన్ కెనాల్ ఎర్రకాలువ ఆనుకుని పేరుకుపోయిన గుర్రపు డెక్క పూడిక, వ్యర్థాలు తొలగింపు కార్యక్రంలో భాగం గా అనపర్తి నల్లకాలువ పక్కన పేరుకు పోయిన చెత్తమొక్కలు గత 5 సంవత్సరాలు గా విపరీతం గా పెరిగిపోయి రైతులకు ఇబ్బంది కారణంగా సాగు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న గుర్రపు డెక్క, వ్యర్థాలు అనపర్తి నల్లకాలువ పక్కన ఉన్న బాడువాలో పెరిగి పోయిన కలుపు మొక్క, గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం లో భాగంగా స్ప్రేయర్స్ ద్వారా మొదలైన తొలగింపు ప్రక్రియ. అధికారులతో కలసి పరిశీలిస్తున్న తూర్పు డెల్టా వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి (వెంకన్న బాబు).



## ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు :

– టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం





**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 28:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్టు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో సోమవారం జేఈవో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి కుంకుమ, గాజులు, ప్రసాదాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 8వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. వరలక్ష్మీ వ్రతంలో భక్తులు(ఇద్దరు) రూ.1000/- చెల్లించి పాల్గొనవచ్చన్నారు. ఈ కారణంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, ఊంజల్‌సేవలను టీటీడీ రద్దు చేసినట్లు తెలిపారు.


గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని జేఈవో అధికారులకు సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేయాలని, భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు పంపిణీ చేసేందుకు కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, గాజులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆకట్టుకునేలా భజన బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, ఇతర ప్రాంతాల్లో మరింత ఆకర్షణీయంగా, ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలని సూచించారు. స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయ పరిసర రహదారులు, సమీప ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, సెక్యూరిటీ సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్థానమండపంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లు, ఆలయ పరిసరాలలో పెండాల్స్, సూచిక బోర్డులు, ఎల్.ఈ.డీ స్క్రీన్ లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన శ్రీవారి సేవకులు, పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులనుసమకూర్చుకోవాలన్నారు. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

**పురాణ ప్రాశస్త్యం :**

పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, అచరించవలసిన విధానాన్ని తెలియచేసినట్లు స్కంద, భవిష్యోత్తర పురాణాల ద్వారా తెలుస్తుంది. కావున సాక్షత్తు శ్రీ మహాలక్ష్మీ అవతరించిన దివ్యస్థలం తిరుచానూరు. శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితీ. శ్రవణ మాసంలో ఈ వ్రతం చేసిన మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబసౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస చార్యులు, బాబు స్వామి, మణికంఠ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ పి. హరింద్రనాథ్, ఎస్.ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వేంకటేశ్వర్లు, అన్నదానం డిప్యూటీ ఈవో సెల్వం, విజీవో సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

– : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 28 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 560 అర్జీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. గడువుతీరక ముందే సకాలంలో అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఆర్డీఏ పిడి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.